ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 9
సంచిక : 10
పేజీలు : 3

ఆదివారం, జులై 27, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

## పాఠశాల ఆకస్మిక తనిఖీ

- విద్యార్థులతో కలిసి భోజనం చేసిన జిల్లా కలెక్టర్



**టీ మీడియా,జులై26,పాల్వంచ:** జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ శనివారం పాల్వంచలోని తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మికంగా సందర్శించారు. పాఠశాల తరగతులు, వసతి గృహాలు, భోజనాల గది, మరుగుదొడ్లు, మంచినీటి వసతి తదితర సదుపాయాలను నిష్ణాతంగా పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి భోజనం చేసి, భోజన నాణ్యతను ప్రత్యక్షంగా తనిఖీ చేశారు.విద్యార్థులతో మమేకమవుతూ వారి అభిప్రాయాలు, ఆవశ్యకతలు తెలుసుకున్నారు. భోజనం నాణ్యత, వసతి సౌకర్యాలు, విద్యా విధానం వంటి అంశాలపై వారికి ప్రశ్నలు వేశారు. విద్యార్థుల సమాధానాలను స్వయంగా నోట్ చేసుకుంటూ, తక్షణమే సంబంధిత

మిగతా 3లో

## వర్షాలు, వరదల పట్ల
# ముందస్తు జాగ్రత్తలు

- ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్
- అంతర్రాష్ట్ర సరిహద్దుల్లో పటిష్టమైన బందోబస్తు
- జూమ్ మీటింగ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్



**టీ మీడియా,జులై26,ఖమ్మం బ్యూరో:** భారీ వర్షాలు, వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ ఆదేశించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించిన సురేంద్ర మోహన్, శనివారం హైదరాబాదు నుండి జూమ్ మీటింగ్ ద్వారా జిల్లాలో భారీ వర్షాలు, వరదలు, యూరియా నిల్వలు, సీజనల్ వ్యాధుల పట్ల ముందస్తు జాగ్రత్తలు, రేషన్ కార్డులు మంజూరు, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, సంబంధిత శాఖల అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగాఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రత్యేక అధికారి సురేంద్ర మోహన్ మాట్లాడుతూలి జిల్లాలో కురుస్తున్న భారీ వర్షాలు, మున్నేరు వరదల పట్ల ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆదేశించారు. భారీ వర్షాల వల్ల ఏ ఒక్క ప్రాణ హాని జరగకుండా అన్ని చర్యలు చేపట్టాలన్నారు. అత్యవసర సమయంలో ఎన్డీఆర్ఎఫ్, ఎస్డిఆర్ఎఫ్ బృందాలను ఆపద మిత్ర వాలంటీర్లను అందుబాటులో ఉంచాలన్నారు. డిజాస్టర్ మేనేజ్మెంట్ ను పటిష్టంగా అమలు చేయాలనీ సూచించారు. రాష్ట్రంలో యూరియాకు సంబంధించి రెండు లక్షల టన్నుల దిగుమతి తగ్గిందని దీనిపై రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చి తగినంత యూరియా అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టిందన్నారు. వ్యవసాయ, మార్కెటింగ్, రవాణా అధికారులు యూరియా అక్రమ రవాణాను అరికట్టాలని, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో అంతర్రాష్ట్ర సరిహద్దులు వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. యూరియా నిల్వలు దారి మళ్లించి కొన్ని పరిశ్రమలు చట్ట వ్యతిరేకంగా వినియోగిస్తున్నాయని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూలి వరద విపత్తుల నిర్వహణ కోసం కలెక్టరేట్, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ వద్ద 24 గంటల పాటు పనిచేసే కంట్రోల్ రూమ్ లను ఏర్పాటు చేశామని అన్నారు. గత అనుభవాలను దృష్టిలో పెట్టుకుని వరద ఉధృతి ప్రకారం ఏ ప్రాంతాలు ముంపుకు గురవుతాయో మ్యాపింగ్ చేశామని అన్నారు. ప్రస్తుతం ఖమ్మంలో మున్నేరు 7.5 అడుగులు మాత్రమే ఉందని పరిస్థితి కంట్రోల్లో ఉందని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాలలో కొంతమంది యువతను ఎంపిక చేసి ఆపద మిత్రులుగా విపత్తుల నిర్వహణపై శిక్షణ అందించామని, ప్రస్తుతం వారిని అలర్ట్ గా ఉంచామని కలెక్టర్ తెలిపారు. లోతట్టు ప్రాంతాల ప్రజలను వరదల నేపథ్యంలో సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు వీలుగా ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ లో 8, 5 మున్సిపాలిటీలలో 13, మండల స్థాయిలో 54 రిలీఫ్ క్యాంపులు గుర్తించి అక్కడ అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేశామని అన్నారు. చెరువు కట్టలు తెగితే అవసరమయ్యే ఇసుక బస్తాలను కూడా అందుబాటులో పెట్టుకున్నామని అన్నారు. వరదఉధృతంగా ఉన్న సమయంలో రాకపోకలు నిలిపి వేస్తున్నామని అన్నారు.ఖమ్మం నగరంలో 24 మంది సభ్యులతో ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలు 4 బోట్లతో, 24 మంది సభ్యులతో ఎస్.డి.ఆర్.ఎఫ్ బృందాలు 2 బోట్లతో సిద్ధంగా ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. వరదల సమయంలో అవసరమయ్యే మైక్ సెట్, టార్చ్ లైట్, రోప్స్, సేఫ్టీ జాకెట్లు మండలాల వారీగా అందుబాటులో

మిగతా 3లో



## అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు

- మంత్రి తుమ్మల నాగేశ్వర రావు
- విలీన గ్రామాల మౌళిక వసతులకు ప్రాధాన్యత

**టీ మీడియా,జులై26,ఖమ్మం బ్యూరో:** ఖమ్మం నగర అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకుంటున్నామని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు అన్నారు.మంత్రివర్యులు, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి శనివారం ఖమ్మం నగరంలో పర్యటించి 3వ డివిజన్ లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసారు..ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూలితన ఆప్త మిత్రుడు జగన్ లేకుండా డివిజన్ 3 లో సమావేశం ఏర్పాటు చేయడం బాధాకరంగా ఉందని అన్నారు. విలీన గ్రామాల్లో అంతర్గత సిసి రోడ్ల నిర్మాణం, డ్రైయిన్ల నిర్మాణానికి ప్రాధాన్యత కల్పించి ఇప్పటివరకు 200 కోట్లరూపాయల విలువ గల పనులు మంజూరు చేశామని అన్నారు. ముఖ్యమంత్రి వద్ద మరో 150 కోట్లు ఖమ్మం కార్పొరేషన్ కు మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదనలు పంపానని, ఆగస్టు 15 నాటికి కనీసం మరో 100 కోట్లు మన నగరానికి ప్రభుత్వం మంజూరు చేస్తుందని మంత్రి తెలిపారు. 280 కోట్లతో కేబుల్ బ్రిడ్జి నిర్మాణ పనులు, 160 కోట్లతో మోడల్ మార్కెట్ నిర్మాణ పనులు జరుగుతున్నాయని, 30 కోట్లతో ఖమ్మం ఖిల్లా రోప్ వే పనులు త్వరలో ప్రారంభిస్తామని తెలిపారు. విద్యార్థులకు, యువకులకు, అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి చర్యలు చేపట్టామని, గత పాలకులు చేసిన అప్పులకు వడ్డీ భారం కూడా అధికంగా ఉందని అన్నారు. రైతులకు సన్న రకం ధాన్యంపై క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ ఇస్తున్నామని, రేషన్ కార్డు ద్వారా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు.నగర మేయర్ పునుకొల్లు నీరజ మాట్లాడుతూ 3వ డివిజన్ ను ఆదర్శవంతంగా తయారు చేసేందుకు కృషి చేస్తామని అన్నారు. నగర పాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య మాట్లాడుతూ రోడ్లు, ఫుట్ పాత్, పార్కు, డ్రైయిన్ వంటి అనేక అభివృద్ధి పనులు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామాల్లో అధికంగా నిధులు ఖర్చు చేస్తున్నామని అన్నారు.ఈ సందర్భంగా లబ్ధిదారులకు మంత్రి క్రొత్త రేషన్ కార్డుల పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పబ్లిక్ హెల్త్ ఎస్ఇ రంజిత్, మునిసిపల్ ఇఇ కృష్ణలాల్, నగరపాలక సంస్థ సహాయ కమీషనర్ అనిల్, ఏసీపీ వసుంధర, విద్యుత్ శాఖ డిఇ రామారావు, ఖమ్మం అర్బన్ తహసీల్దార్ సైదులు, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




## మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

- సీపీఎం కేంద్ర కమిటీ సభ్యుడు తమ్మినేని వీరభద్రం

**టి మీడియా, జూలై 26,ఖమ్మం:** మోదీ పాలన దేశానికి ప్రమాదకరమని సీపీఐ (ఎం) కేంద్ర కమిటీ సభ్యులు తమ్మినేని వీరభద్రం అన్నారు. శనివారం నగరంలోని సుందరయ్య భవన్ నందు జరిగిన ఖమ్మం డివిజన్ వర్క్ షాప్ లో ఆయన మాట్లాడుతూ బీజేపీ ఒక మతతత్వ పార్టీ అని విమర్శించారు. మోదీ అధికారంలోకి వచ్చిన 10 సంవత్సరాల పాలనలో

మిగతా 3లో

## అభివృద్ధి పనుల్లో నిర్లక్ష్యం వీడాలి

- ప్రజలకు అసౌకర్యం కలిగితే సహించేది లేదు
- దిశ సమావేశంలోఎంపీ రఘురాం రెడ్డి

**టీ మీడియా,జులై26, కొత్తగూడెం:** అభివృద్ధి పనుల నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వీడాలని.. క్షేత్రస్థాయిలో ప్రజలకు ఇబ్బంది కలిగిస్తే సహించబోమని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి హెచ్చరించారు. శనివారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని కలెక్టరేట్ లో నిర్వహించిన జిల్లా అభివృద్ధి, సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ( దిశ) సమావేశానికి ఎంపీ రఘురాం రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై.. ఇల్లెందు, పినపాక, భద్రాచలం, వైరా, అశ్వారావుపేట ఎమ్మెల్యే లతో కలిసి..




జిల్లాస్థాయి ఉన్నతాధికాలతో చర్చించారు. నేషనల్ హెల్త్ మిషన్, మధ్యాహ్న భోజనం, సర్వశిక్షా అభియాన్, దీన్ దయాల్ ఉపాధ్యాయ గ్రామీణ జ్యోతి యోజన, ప్రధానమంత్రి గ్రామ్ సడక్ యోజన, మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ తదితర పథకాల పురోగతి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పంచాయతీరాజ్ శాఖ టెండర్ల నిర్వహణలో విఫలమవుతుందని ఫలితంగా పలు అభివృద్ధి పనులు నిలిచి ప్రజలు ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. పనితీరు మార్చుకోవాలని.. త్వరలోనే రీటెండర్లు నిర్వహించి పూర్తిచేయాలని ఆదేశించారు. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి గ్రామాల్లో ఇసుక కొరత రానీయొద్దని.. అందుకు కావాల్సిన ఏర్పాట్లు చూడాలని కలెక్టర్ కు సూచించారు. పంచాయతీ కార్యదర్శులపై తీవ్రస్థాయిలో ఫిర్యాదులు అందుతున్నాయని.. స్వయంగా తన దృష్టికి అనేక సమస్యలు వచ్చాయని.. వారి తీరు మారకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారులు క్షేత్రస్థాయి

మిగతా 3లో

# మీసేవలను కామన్ సర్వీస్ సెంటర్లకు విస్తరించాలి

**గ్రామీణ డిజిటల్ సేవల సమాఖ్య డిమాండ్**

**టి మీడియా, జూలై 26, పినపాక ప్రతినిధి:** ప్రజలకు మీసేవ ద్వారా అందిస్తున్న సేవలను కామన్ సర్వీస్ సెంటర్ విలేజ్ లెవెల్ ఎంట్ర ప్రినర్స్ కు విస్తరింపజేయాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సిఎస్సి వి ఎ ల్ ఈ సొసైటీ కోశాధికారి నిదానపల్లి ప్రసాద్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.రాష్ట్రంలోని గ్రామీణ ప్రాంతాల్లో లక్షలాది మంది ప్రజలకు డిజిటల్ సేవలను అందిస్తూ,సీఎస్సీ వీఎల్ఎలు (విలేజ్ లెవల్ ఎంట్ర ప్రెనర్స్) ఎంతో సమర్థవంతంగా పనిచేస్తున్నారని. గ్రామాల నుంచి జిల్లాలకు వెళ్లకుండానే పౌరులు నిత్యావసర డాక్యుమెంట్లు, సర్టిఫికెట్లు, రేషన్, పెన్షన్, స్కాలర్ షిప్, పాన్ కార్డు, వంటిఎన్నో ప్రభుత్వ సేవలు పొందడానికి సీఎస్సీ కేంద్రాలు ప్రధాన వేదికగా మారాయన్నారు. ఇటీవల, మీసేవ –సేవలను ప్రైవేట్ భాగస్వామ్యం ద్వారా మాత్రమే ఇవ్వాలన్న కమిషనర్ నిర్ణయం తో వీఎల్ లకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. మీ సేవ- సేవలు కూడా గ్రామీణ ప్రజలకు చేరువ చేయడం కోసం పనిచేస్తున్న వీఎల్ఎలకు ఇవ్వడం వలన ప్రభుత్వానికి భారం తగ్గి,ప్రజలకు ఎక్కువగా లబ్ది చేకూరుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు ఒకే కేంద్రంలో అన్ని రకాల సేవలు లభించే విధంగా చర్యలు తీసుకోవాలని, వీఎల్ఎల కష్టాలను గుర్తించి ప్రభుత్వ పరిరక్షణ కల్పించాలని కోరారు.గ్రామీణ ప్రాంతాల్లో డిజిటల్ భారత్ లక్ష్య సాధనకు మీసేవ –సేవలను వీఎల్ ఏలకు అప్పగించడం ద్వారా గ్రామీణ పౌరులు మరింతగా లబ్ది పొందుతారన్నారు. ప్రభుత్వం వీఎస్ఏలకు న్యాయం చేయాలని, సీఎస్సీ వీఎల్ఎలకు



పూర్తిస్థాయి మీసేవ సర్వీసులు కేటాయించాలని కోరారు. ప్రస్తుతం మీసేవ కమిషనర్ తీసుకున్న నిర్ణయం రద్దు చేయాలని, మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలు జారీ చేసిన నేపథ్యంలో గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సులభంగా, సమర్థవంతంగా ప్రభుత్వ సేవలు అందించడంలో సిఎస్సి వీఎల్ ఏ లు కీలక పాత్ర పోషిస్తున్నాయన్నారు.



## ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గు పోసిన సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి.

**లబ్ధిదారుల న్ని చూస్తే సంతోషంగా ఉంది**

**టీ మీడియా, జులై 26, ముదిగొండ :** సొంతింటి కల కాంగ్రెస్ ప్రభుత్వం లోనే నెరవేరుతుందని ముదిగొండ సొసైటీ చైర్మన్ తుపాకుల యలగొండ స్వామి అన్నారు. మండల పరిధిలోని వనం వారి కష్టాపురం గ్రామంలో ఇందిరమ్మ ఇల్లకు ముగ్గు పోసి శనివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా యలగొండ స్వామి మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్లకు ముగ్గులు పోస్తూ వారి కుటుంబాన్ని చూస్తే ఎంతో సంతోషంగా ఉందనీ, ఈ సంతోషానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వమేనన్నారు. ప్రజా పాలనలో నిత్యం ప్రజల సమస్యలపై, ప్రజల అభివృద్ధికై కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో పట్టుదలతో ముందుకెళు తుందన్నారు. ఇందిరమ్మ లబ్ధిదారులందరూ సంపూర్ణంగా ఇల్లు నిర్మాణం పూర్తి చేసి కుటుంబంతో సంతోషంగా సమాజంలో గౌరవంగా ఉండాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మధిర నియోజకవర్గంలో ఇందిరమ్మ ఇల్లకు పెద్దపీట వేస్తూ ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా, విజయవంతంగా పూర్తి చేస్తున్నారన్నారు. భట్టి విక్రమార్క మండల అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని అభివృద్ధికి మండల నాయకులు, అధికారులు, మండల ప్రజలందరూ పూర్తిగా సహాయ సహకారాలు అందించి అభివృద్ధిలో ముదిగొండ మండలాన్ని ముందంజలో ఉంచాలన్నారు.

## ఇంట్లోకి చేరిన వరద నీరు



**తహశీల్దార్ సునీతా క్షేత్ర స్థాయిలో పరిశీలన**

**టీ మీడియా, జులై 26 ,ముదిగొండ :** ముదిగొండ మండల పరిధిలోని గంధసిరి గ్రామంలో ఇందిరమ్మ కాలనీలో ఉన్న ప్లాట్లలో అక్రమంగా నిర్మాణం చేపడుతున్నారని పిర్యాదు చేయడంతో శనివారం ముదిగొండ మండల తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ క్షేత్ర స్థాయిలో సందర్శించి అక్రమ నిర్మాణాలు చెపడితే సహించేది లేదన్నారు. అనంతరం న్యూ లక్ష్మీపురం గ్రామం ఎస్సీ కాలనీలో భారీ వర్షానికి వరద నీరు చేరి ఇబ్బందులు పడడంతో పెద్దపొంగు మల్లయ్య – లక్ష్మీ మరియు దేవేందర్ ఇళ్లను పరిశీలించారు డ్రైనేజీ సమస్య కారణంగా వరద నీరు ఇళ్లలోకి చేరడంతో దానికి ప్రత్యామ్నాయ మార్గం చూడాలని అన్నారు అనంతరం బాదితులు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయాలని తహశీల్దార్ ని కోరడంతో అర్హులందరికీ విడతల వారీగా ఇందిరమ్మ ఇళ్ల మంజూరు చేయడానికి కృషి చేస్తామని తహశీల్దార్ సునీతా ఎలిజబెత్ పేర్కొన్నారు వారి వెంట రెవిన్యూ ఇన్స్పెక్టర్లు కళ్యాణి,ప్రసన్న కుమార్ ఉన్నారు.

## మధ్యాహ్న భోజన పథకం.. ఎంపీడీవో ఆకస్మిక తనిఖీలు

**-నాణ్యతపై సంతృప్తి**



**టీ మీడియా, జూలై 26, సింగరేణి:**సింగరేణి మండలం కోమట్లగూడెం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకంపై ఎంపీడీవో మల్లెల రవీంద్ర ప్రసాద్ ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఆయనతో పాటు ఆర్డబ్ల్యూఎస్ ఏఈ నరేందర్ రావు కూడా పాల్గొన్నారు. పాఠశాల వంటగది, నిల్వ గదులు, భోజన పంపిణీ తీరును సమీక్షించారు.ఈ సందర్భంగా విద్యార్థులతో మాట్లాడి, భోజన నాణ్యత, మెనూ పాటించడంపై అభిప్రాయాలు తెలుసుకున్నారు. విద్యార్థులు భోజనం రుచిగా ఉందని, మెనూ ప్రకారం భోజనం అందుతోందని తెలిపినట్లు ఎంపీడీవో వెల్లడించారు. దీనిపై ఆయన సంతృప్తి వ్యక్తం చేస్తూ, వంటగది పరిశుభ్రత, సరైన నిల్వల నిర్వహణపై పాఠశాల సిబ్బందిని అభినందించారు.విద్యార్థుల ఆరోగ్యం, పోషకాహార పరిరక్షణకు మధ్యాహ్న భోజన పథకం కీలకం. దీనిపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలని ఎంపీడీవో రవీంద్ర ప్రసాద్ పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇదే స్థాయిలో నాణ్యతను నిలబెట్టుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మీ, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శారద, ఉపాధ్యాయుడు బి. శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రైతుకు నష్టపరిహారం అందజేత



**టి మీడియా, జూలై 26, పినపాక ప్రతినిధి:** 2022–23సంవత్సరం వర్షాకాలంలో మణుగూరు సింగరేణి ఓపెన్ కాస్ట్ –4 వద్ద నీటి కట్ట తెగి, తాటి భానుచందర్ వ్యవసాయ భూమి 1.20 ఎకరాలలో మట్టి మేటలతో,పంట నష్టం వాటిల్లింది. సింగరేణి నియమించిన కమిటీ రైతుకు జరిగిన నష్టం అంచనా వేసి నివేదిక సమర్పించింది. కమిటీ సమర్పించిన నివేదిక ప్రకారం 3,42,720 రూపాయల చెక్కును శనివారం ఏరియా జనరల్ మేనేజర్ దుర్గం రామచందర్ చేతుల మీదుగా రైతుకు అందజేశారు.

## వృద్ధాశ్రమానికి బియ్యం వితరణ



**-అందజేసిన అనురాధ కుటుంబ సభ్యులు**

**టి మీడియా, జూలై 26, పినపాక ప్రతినిధి:** మణుగూరు సింగరేణి ఉద్యోగి, ఈ పీ ఆపరేటర్, ఏఐటియుసి నాయకులు నంబూరి శ్రీనివాస్ సతీమణి నంబూరి అనురాధ జ్ఞాపకార్థం, వారి కుమార్తెలు తేజశ్రీ, ఉషశ్రీ ఆధ్వర్యంలో శనివారం అశ్వాపురంలోని ఆరిఫా అండ్ రోష్ని వృద్ధాశ్రమం లోని వృద్ధులకు రెండు క్వింటాళ్ల బియ్యం, పాలు, పండ్లు, రొట్టెలు, నిత్యావసర వస్తువులు, కూరగాయలు అందజేశారు. ఈ సందర్భంగా దాత నంబూరి శ్రీనివాస్ మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల పట్ల వృద్ధులు అప్రమత్తంగా ఉండాలని కోరారు. వృద్ధాశ్రమం నిర్వాహకులు ఎల్లవేళలా వృద్ధులను కంటికి రెప్పలా కాపాడుకోవడం ప్రశంసనీయమని కొనియాడారు. సింగరేణి సేవా సమితి సభ్యులు యస్ డి నాసర్ పాషా మాట్లాడుతూ, అనురాధ 8వ వర్ధంతి సందర్భంగా వారి కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా జూలై 26వ తేదీ వృద్ధాశ్రమాలకు,అనాధలకు అన్నార్తులకు, ఏదో ఒక సామాజిక సేవ కార్యక్రమం నిర్వహించడం స్ఫూర్తిదాయకం అన్నారు. ఈ కార్యక్రమంలో నంబూరి బంధువులు మన్యం వెంకటేశ్వరరావు , పొన్నం సుబ్బారావు, తాళ్లూరి హరీష్ వృద్ధాశ్రమం నిర్వాహకులు షహనాజ్ బేగం మెహరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## యూరియ కొరత తీర్చాలి - రైతు సంఘం



**టీ మీడియా,జులై26, సింగరేణి (కారేపల్లి) :** పంటలకు యూరియా కొరతను రైతలను వేధిస్తుందని దానిని వెంటనే తీర్చాలని తెలంగాణరైతు సంఘం మండల అధ్యక్షకార్యదర్శులు ముండ్ల ఏకంబరం, వజ్జా రామారావులు డిమాండ్ చేశారు. శనివారం వారు విలేకరులతో మాట్లాడుతూ యూరియా కోసం రైతులు పడికాపులు కాస్తున్నారన్నారు. కారేపల్లి మండలంలో యూరియా ను కారేపల్లిలో ఉన్న సోసైటీ, రైతు ఆగ్రోస్ ల ద్వారా అమ్మకాలు సాగిస్తున్నారన్నారు. అరకొరగా స్టాక్ వస్తుండటంతో దూరప్రాంతాల్కైన రేలకాయలపల్లి, చీమలపాడు, కమలాపురం, మాధారం రైతులు మండల కేంద్రానికి వచ్చే లోపే యూరియా నిల్వలు అయిపోతున్నాయన్నారు. దీంతో రైతులు ఏమి చేయాలో తెలియని పరిస్థితి వచ్చిందన్నారు. ప్రభుత్వం యూరియా అమ్మకం కేంద్రాలను పెంచాలని డిమాండ్ చేశారు. యూరియాను అందుబాటులో ఉంచి రైతులకు అవసరానికి తగిన విధంగా ఇవ్వాలన్నారు. ఈకార్యక్రమంలో నాయకులు పాసిన్ని నాగేశ్వరరావు, అన్నారపు కృష్ణ, ముక్కా సీతారాములు, పండగ కొండయ్య, కరపటి సీతారాములు, ఎరిపోతు భద్రయ్య, వల్లభినేని మురళి తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల ఆకస్మక తనిఖీ

అధికారులకు తగిన సూచనలు ఇచ్చారు.భోజనశాలలో బెంచీలు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయం గమనించిన కలెక్టర్ త్వరలోనే అవసరమైన బెంచీలు భోజనశాల కోసం, కంప్యూటర్ ల్యాబ్ కోసం ఐరన్ స్టూల్స్ అందజేస్తానని హామీ ఇచ్చారు. వర్షాకాలం కారణంగా పాఠశాల ప్రాంగణంలో పాదదారులు చిత్తడిగా ఉండటం వల్ల విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని గుర్తించి, రూఫ్‌తో కూడిన టైల్స్ రోడ్ నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు.అనంతరం 7వ, 8వ, 9వ తరగతుల విద్యార్థులతో పరస్పర సంభాషణ జరిపారు. విద్యా సంవత్సరానికి అనుగుణంగా నిర్వహిస్తున్న "బెస్ట్ అవుట్ ఆఫ్ వేస్ట్" కార్యక్రమంలో విద్యార్థులు రూపొందించిన సృజనాత్మక వస్తువులను పరిశీలించి, వారి ప్రతిభను అభినందించారు. వారి ఆలోచనా శైలి ప్రశంసనీయం అని పేర్కొన్నారఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, సాంఘిక సంక్షేమ బాలికల విద్యా అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నిష్ఠతో పలు కార్యక్రమాలు అమలు చేస్తోంది. పాఠశాలల నాణ్యతపై నిరంతర సమీక్ష జరుగుతోంది. విద్యార్థులు పట్టుదలతో చదివి ఉన్నత స్థానాలకు ఎదగాలి అని పేర్కొన్నారు.కలెక్టర్ పర్యటన సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మైథిలి, ఉపాధ్యాయులు, సిబ్బంది మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.



## గిరిజన జర్నలిస్ట్ లు ఐక్యత అభినందనియం

**-డీపీఆర్ఓ , డిఎంహెచ్ఓ , సివిల్ సప్లై డిఎం**

**టీ మీడియా, జూలై 26, మహబూబాబాద్:** మహబూబాబాద్ లోని జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని డిపిఆర్ఓ రాజేంద్రప్రసాద్ సివిల్ సప్లై డిఎం కృష్ణవేణి , జిల్లా వైద్యాధికారి రవి రాథోడ్ ని కలవడం జరిగింది వీరి సమక్షంలో ఆగస్టు 8 న మహబూబాబాద్ పట్టణ కేంద్రం లో ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభ నిర్వహిస్తున్న సందర్భంగా జిల్లా కేంద్రం లో మహాసభ ల కరపత్రం ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్నలిజం సమాజం పట్ల మరింత విశ్వాసం పెంచాలని అన్నారు.ట్రైబల్ వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ జిల్లా ద్వితీయ మహాసభలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తేజవత్ రవి నాయక్, మహాసభ ఆహ్వాన సంఘం కన్వీనర్ బానోత్ లక్ష్మణ్ నాయక్, నాయకులు , గుగులోత్ శ్రీనివాస్ నాయక్, రాష్ట్ర నాయకులు బానోత్ నరసింహ నాయక్, జిల్లా నాయకులు మహేందర్ నాయక్, భూక్య మోహన్,తేజవత్ శ్రీనివాస్ నాయక్,బోడ శ్రీనివాస్ నాయక్, బోడ గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మాధారం వాసి మృతి



**టీ మీడియా,జులై26, సింగరేణి (కారేపల్లి) :** భద్రాద్రికొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం సోములగూడెం వద్ద శనివారం జరిగిన రోడ్డు ప్రమాదంలో కారేపల్లి మండలం మాధారం గ్రామానికి చెందిన తూరపాటి రాజు(30) మృతి చెందాడు. మాధారం బుడిగజంగాల కాలనీకి చెందిన తూరపాటి రాజు ద్విచక్రవాహనంపై గ్రామాల్లో తిరుగుతూ గ్యాస్ స్టవ్‌ల రిపేరు పని చేస్తుంటాడు. శనివారం పాల్వంచవైపు పని నిమిత్తం వెళ్లాడు. లక్ష్మిదేవిపల్లి %–% భద్రాచలం రహదారి సోములగూడెం వద్ద వర్షానికి అదుపుతప్పిన మోటర్ సైకల్ ప్రమాదావశాత్తు డివైడర్‌ను ఢీ కొట్టింది. ఈప్రమాదంలో రాజు రోడ్డుపై పడి తలకు తీవ్రగాయమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య రమణ, ఇద్దరు కుమారులు ఉన్నారు. సంచారజాతికి చెందిన రాజు కుటుంబం అతని ఆదాయం పైనే ఆధారపడి జీవిస్తుంది. భార్య రమణ కూలీ పనులు చేస్తూ భర్తకు చేదోడుగా ఉంటుంది. కుటుంబ పెద్ద మృతితో ఆ కుటుంబం దిక్కుతోచని స్థితికి వెళ్ళింది.

## మోదీ పాలన దేశానికి ప్రమాదకరం

ఆర్థిక రంగంలో సంస్కరణలను వేగవంతం చేశారని, ముఖ్యంగా రైల్వే, రక్షణ, విద్య, వైద్య, బీమా రంగంలో విదేశీ పెట్టుబడులను ఆహ్వానించారని చెప్పారు. కార్మిక చట్టాలను సవరించి వారి హక్కులను ప్రభుత్వం కాలరాసిందన్నారు. బీజేపీ మతతత్వాన్ని కార్పొరేట్ శక్తులు కూడా సమర్థిస్తున్నాయని, ఇది అత్యంత ప్రమాదకరం అన్నారు. మైనారిటీల పై బీజేపీ దాడి చేస్తుందన్నారు. కొన్ని రాష్ట్రాల్లో మైనా తెలిపిన దాడులు చేస్తూ, పౌరసత్వం నిరూపించుకోవాలని చెప్తున్నారన్నారు. దేశాన్ని విచ్ఛిన్నం చేయాలని బీజేపీ చూస్తున్నదన్నారు. బిజెపి తెలంగాణలో అధికారంలోకి రావాలని చూస్తుందని,,, మనవాద సిద్ధాంతాలు అమలు చేస్తారన్నారు. వారి సిద్ధాంతం ప్రకారం దేశంలో ఇతర మతాలను రెండవ తరగతి పౌరులుగా గుర్తిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు, జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు, రాష్ట్ర కమిటీ సభ్యులు కళ్యాణం వెంకటేశ్వరరావు,ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్, సులోచన తదితరులు పాల్గొన్నారు.



## 28న జాతరలో కొబ్బరి కాయల అమ్మకాని వేలం

**టీ మీడియా,జులై26, సింగరేణి (కారేపల్లి) :** దసరా సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి కోటమైసమ్మ తల్లి అలయ ప్రాంగనంలో నిర్వహించే జాతరలో కొబ్బరికాయల అమ్మకానికి వేలం పాటను ఈనెల 28న నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ డాక్టర్ పర్సా పట్టాభి రామారావు, ఈవో కొండకింది వేణుగోపాలాచార్యులు ఒక ప్రకటనలో తెలిపారు. సెప్టెంబర్ 26 వ తేదీ నుంచి అక్టోబర్ 6వ తేదీ వరకు 11రోజులు పాటు జరిగే జాతరలో కొబ్బరి కాయల అమ్మకాలకు ఈనెల 17వతేదిన వేలం పాటలు నిర్వహించగా పాటదారులు ముందుకు రాలేదు. దీంతో కొబ్బరికాయల వేలం వాయిదా పడింది. దీనికి సంబంధించి ఈనెల 28వ తేదిన వేలం పాట నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు.

## మధ్యాహ్న భోజనం తనిఖీ చేసిన ఎంపీడీవో

**టీ మీడియా,జులై26, సింగరేణి (కారేపల్లి) :**



కారేపల్లి మండలం కోమట్లగూడెం హైస్కూల్ లో శనివారం మధ్యాహ్న భోజనంను ఎంపీడీవో మల్లెల రవీంద్రప్రసాద్ తనిఖీచేశారు. మధ్యాహ్న భోజన మెనూ, బియ్యం, కూరగాయలను ఎంపీడీవో పరిశీలించారు. నాణ్యతపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు ఎదుర్కోంటున్న సమస్య లపై చర్చించారు. పాఠశాలలోనే భోజనం చేశారు. తరగతి గదులను పరిశీలించి విద్యార్థుల ప్రతిభను పరీక్షించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ నరేందర్ రావు, పంచాయతీ కార్యదర్శి నాగలక్ష్మి, హెచ్ఎం శారద, శ్రీనివాస్, సీఆర్పీ రమేష్ తదితరులు పాల్గొన్నారు.



## యూరియా కేంద్రాలను సందర్శించిన పోలీస్ కమిషనర్

**టీ మీడియా,జులై26, తల్లాడ**
:యూరియా పంపిణీ కేంద్రాలైన తల్లాడ సొసైటీ, గంగిదేవిపాడు సొసైటీని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం సందర్శించారు.రైతులతో నేరుగా మాట్లాడారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఏలాంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులకు సూచించారు. జిల్లాలో అవసరమైన యూరియా అందుబాటులో ఉండేవిధంగా అధికారులు చర్యలు తీసుకున్నారని, ఆందోళన చెందవద్దని రైతులకు విజ్ఞప్తి చేశారు. యూరియా, ఎరువుల యొక్క వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.

## స్పాట్ అడ్మిషన్ న్ని సద్వినియోగం చేసుకోండి

### -డిప్యూటీ సీఎం పిఏ కృష్ణసాగరపు రాజేష్

**టీ మీడియా,జులై26,ఖమ్మం బ్యూరో:**



ఈనెల 31న ఖమ్మం నగరంలో జరిగే ఎస్సీ గురుకుల స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిప్యూటీ సీఎం, రాష్ట్ర ఆర్థిక ,విద్యుత్, ప్రణాళిక శాఖ మాత్యులు భట్టి విక్రమార్క పిఏ కృష్ణసాగరపు రాజేష్ మధిర నియోజకవర్గం విద్యార్థుల తల్లిదండ్రులకు సూచించారు. డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క సూచనల మేరకు దళిత విద్యార్థులు గురుకుల లో చదువుకునేలా ప్రత్యేకంగా స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని ఖమ్మంలో నిర్వహించి దళిత విద్యార్థులకు గురుకులంలో చదువుకునే అవకాశం కల్పిస్తున్నారని తెలియజేశారు. ఆరో తరగతి నుండి ఇంటర్ వరకు స్పాట్ అడ్మిషన్లు దళిత విద్యార్థులకు కురుకుల్లో చదువుకునే అవకాశం ఉన్న నేపథ్యంలో స్పాట్ అడ్మిషన్ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మరిన్ని వివరాలకు సోషల్ వెల్ఫేర్ జోనల్ ఆఫీసర్ స్వరూప రాణిని సంప్రదించాలని తెలియజేశారు.

## ఇన్ఫోసిస్ సర్టిఫికేషన్స్ లో యస్.బీ. ఐ.టి కి జాతీయ స్థాయి ద్వితీయ స్థానం



**టీ మీడియా,జులై26,ఖమ్మం బ్యూరో**
:సాఫ్ట్ వేర్ దిగ్గజ సంస్థ ఇన్ఫోసిస్ కంపెనితో యస్బిఐటి కళాశాలకు ఉన్న అవగాహన ఒప్పందంలో భాగంగా యస్బిఐటి విద్యార్థులకు అందించిన స్ప్రింగ్ బోర్డ్ ఆన్ లైన్ ప్లాటుఫారం లో తమ కళాశాలలో నూతనంగా మొదటి సంవత్సరం అడ్మిషన్ పొందిన జంపాల సింధు అత్యధిక సర్టిఫికెట్స్ పొంది జాతీయ స్థాయిలో ద్వితీయ స్థానంలో నిలిచిందని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఇంజనీరింగ్ విద్య మొదలు కాకమునుపే అడ్మిషన్ పొందిన నాటి నుంచే ఇన్ఫోసిస్ స్ప్రింగ్ బోర్డ్ ద్వారా కోడింగ్ క్లాస్ ల ప్రాముఖ్యతపై విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగిందని తద్వారా ఈ కౌన్సిలింగ్ సమయంలో విద్యార్థులు కాలాన్ని వృథా చేయకుండా ప్రాథమిక నైపుణ్యాలను పెంపొందించాలనదే సద్వినియోగించుకోవాలని తమ ఉదేశ్యం అని తెలిపారు.ఇన్ఫోసిస్ సంస్థ తో గత సంవత్సరం అవగాహన ఒప్పందం కుదుర్చుకున్న నాటి నుండి స్ప్రింగ్ బోర్డ్ ద్వారా అనేక ఇంటర్న్షిప్ లు, హ్యాకాథన్ లు, సర్టిఫికేషన్స్ , ఇండస్ట్రియల్ విజిట్స్ చేశామని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డాఎం జి.ధాత్రి తెలిపారు.తరగతి గదులలో నే కాకుండా ఇంటి వద్ద నుండి కూడా విద్యను అందించేందుకు అనేక రకాల ఆన్లైన్ ప్లాటుఫారం లను తెచ్చామని, ఐ. బీ. ఎం స్కిల్స్ బిల్డ్ కోడ్ తంత్ర, టాస్క్ మరియు ఐ. సీ .టీ. అకాడమీ వంటి జాతీయ స్థాయి సంస్థలతో ఒప్పందం కుదుర్చుకున్నామని తెలిపారు. ఈ సంవత్సరం నుండి ప్రముఖ విప్రో కంపెనీచే గుర్తింపు పొందిన కళాశాలలో యస్బిఐటి ఉండటం గర్వ కారణమని , దీని లో భాగంగా కళాశాల సిబ్బందికి కంపెనీలో ట్రైనింగ్ ఇవ్వటం జరుగుతుంది తెలిపారు.ఇటువంటి కార్యక్రమాల ద్వారా తమ కళాశాల ఈ విద్యా సంవత్సరంలో 445 పై చిలుకు ప్లేస్మెంట్ అందుకోగలిగిందని హర్షం వ్యక్తం చేశారుఈ నెలలో జాతీయ స్థాయిలో అత్యధికంగా 148 సర్టిఫికేషన్స్ పూర్తి చేసి తమ విద్యార్థిని జంపాల సింధు రెండవ స్థానంలో నిలవడం కేవలం తమ కళాశాలకే కాకుండా, ఖమ్మం జిల్లా మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణం అని కళాశాల ప్రిన్సిపాల్ డాఎజి.రాజ్ కుమార్ తెలిపారు. కాలం అన్నింటికన్నా విలువైనదని కనుక ఉన్న సమయాన్ని సద్వినియోగ పరుచుకోవాలని తెలిపారు.ఈ సంధర్భంగా కళాశాలలో అడ్మిషన్ పొందిన జంపాల సింధు ను కళాశాల యాజమాన్యం సత్కరించి అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా? ఎ.వి.వి. శివ ప్రసాద్, డా? జె. రవీంద్రబాబు, వివిధ విభాగపు అధిపతులు డా? సుప్రియా మీనన్, డా? కె. స్ఫూర్తి, డా? అమిత్ బిందాజ్ , డా?చరణ్ సింగ్, డా? పద్మావతి, టి.పి.ఒ. యన్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ పాల్గొన్నారు.




## పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ

### -సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా

**టీ మీడియా,జులై26,కొత్తగూడెం**
:జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ గారు కొత్తగూడెం 2టౌన్ పోలీస్ స్టేషన్ ను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు.అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు మరియు సిబ్బందికి పలు సూచనలు చేశారు.పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని,వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు.విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే క్రమశిక్షణా చర్యలు తప్పవని హెచ్చరించారు.అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు.పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సమస్యాత్మక వ్యక్తులపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి వారి కదలికలపై ఎప్పటికప్పుడు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు.పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో 2టౌన్ ఇన్స్పెక్టర్ ప్రతాప్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## లండన్ నుంచి స్వగ్రామానికి చేరిన నవీన్ మృతదేహం

**టీ మీడియా,జులై26,నెల్లికుదురు :**



ఉన్నత చదువుల కోసం లండన్ వెళ్లి అక్కడే ఆత్మహత్యకు పాల్పడిన నవీన్ మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సహాయంతో ఇవాళ ఇంటికి తీసుకొచ్చారు.మహబూబాబాద్ జిల్లా నెల్లికుదురు మండలం మునగలవీడు గ్రామానికి చెందిన నల్లాని భీంరావు కుమారుడు నల్లాని నవీన్ కుమార్ (29) ఉన్నత చదువుల కోసం కొంతకాలం కిందట లండన్ వెళ్లాడు. అయితే కొన్ని మనస్పర్థల కారణంగా తీవ్ర మనస్తాపానికి గురైన నవీన్.. ఈ నెల 3వ తేదీన లండన్లో ఆత్మహత్య చేసుకున్నాడు. అయితే నవీన్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడంలో కుటుంబసభ్యులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విదేశం నుండి స్వదేశానికి మృతదేహాన్ని తీసుకురావడం ఎంతో ఖర్చుతో కూడుకున్నది. కుటుంబం ఆర్థికంగా వెనుకబడిన నేపథ్యంలో ఈ విషయాన్ని వుసిరికపల్లి వాసుదేవరావు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కి తెలియజేశారు. వెంటనే స్పందించిన కేటీఆర్, లండన్ బీఆర్ఎస్ ఎన్ఆర్ఐ సెల్, అక్కడి ఇండియన్ ఎంబసీ అధికారులతో సంప్రదించి, అవసరమైన సాంకేతిక, ఆర్థిక సహాయంతో మృతదేహాన్ని భారత్కు తరలించే ఏర్పాట్లు చేయించారు. దీంతో నవీన్ మృతదేహం స్వగ్రామానికి చేరుకుంది.ఈ సందర్భంగా మునగలవీడు గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ నల్లాని శోభ పాపారావు, మాజీ సర్పంచ్ నల్లాని నవీన్ తదితరులు కూడా సహకారం అందించారు. కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్ మహాసభల ప్రతినిధిగా పగిళ్లపల్లి

**టీ మీడియా,జులై26,ఖమ్మం :**
అఖిల భారత రోడ్డు రవాణా కార్మికుల సమాఖ్య (ఏఐఆర్ టిడబ్ల్యూఎఫ్) జాతీయ మహాసభలకు ఆర్టీసీ రంగం నుండి ప్రతినిధిగా ఖమ్మం రీజియన్ నుండి పగిళ్లపల్లి నరసింహారావు ఎంపికయ్యారు.జూలై 29,30,31 తేదీలలో కేరళ రాజధాని తిరువనంతపురం లో జరుగనున్న జాతీయ మహాసభలలో ప్రతినిధిగా పాల్గొనుటకు గాను పగిళ్లపల్లి నరసింహారావు ఆదివారం ఉదయం ఖమ్మం నుండి బయలుదేరి వెళ్లనున్నారు.జాతీయ మహాసభలలో ప్రతినిధిగా ఎంపికైన పగిళ్లపల్లి నరసింహారావు ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఖమ్మం రీజియన్ కోశాధికారిగా పనిచేస్తున్నారు.కార్మిక సమస్యల పట్ల అవగాహన కలిగిన నరసింహారావు జాతీయ మహాసభల ప్రతినిధిగా ఎంపిక కావడం పట్ల పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం నుండి మహాసభలకు వెళ్లనున్న ఆర్టీసీ ప్రతినిధి బృందంలో పగిళ్ళపల్లి నర్సింహారావు సభ్యులుగా ఉండి మహాసభల చర్చలలో పాల్గొంటారు.జాతీయ మహాసభలకు ప్రతినిధిగా వెళుతున్న నరసింహారావు ను ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉప ప్రధాన కార్యదర్శి గడ్డం లింగమూర్తి,రాష్ట్ర నాయకులు అల్లంశెట్టి వెంకటేశ్వర్లు,ఖమ్మం రీజియన్ అధ్యక్ష,కార్యదర్శులు గుండు మాధవరావు,పిట్టల సుధాకర్ ఖమ్మం డిపో కమిటీ అధ్యక్ష,కార్యదర్శులు గడ్డం వెంకటయ్య,గుగ్గిళ్ల రోశయ్య నాయకులు అయోధ్య,బుగ్గవీటి లింగమూర్తి,సరిత,ఆర్కేనాయుడు,జి.బాబు తదితరులు అభినందనలు తెలిపారు.

## వర్షాలు, వరదలు పట్ల

పెట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల వాతావరణ పరిస్థితులను కూడా ఎప్పటి కప్పుడు అంచనా వేస్తున్నామని, నూతనంగా 5 గేజ్ పాయింట్లను ఏర్పాటు చేసి 3 గంటలు ముందుగానే నీటి ప్రవాహ వివరాలను తెలుసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. వార్తల నేపథ్యంలో అధికారులంతా హెడ్ క్వార్టర్ లో ఉండాలని ఆదేశాలు జారీ చేసామని అన్నారు.ఎరువుల లభ్యత ప్రతిరోజు ట్రాక్ చేస్తున్నామని, ప్రస్తుతం 3 ఈ జూమ్ మీటింగ్ లో ఖమ్మం నుండి మునిసిపల్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, సి.పి.ఓ. శ్రీనివాస్, డి.ఎం. సివిల్ సప్లైస్ శ్రీలత, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి. పుల్లయ్య, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. కళావతి బాయి, ఎస్. ఈ. ఇరిగేషన్ ఎం. వెంకటేశ్వర్లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల్లో

తీసుకెళ్లాలని సూచించారు. కరోనా సమయంలో ఆపివేసిన పలు రైలు సర్వీస్ లను పునరుద్ధరించాలని రైల్వే అధికారులను కోరారు. వర్షాకాలం కావడంతో పల్లెల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా.. వైద్య శాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా.. ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావ్, అశ్వారావుపేట ఎమ్మెల్యే జారె ఆదినారాయణ, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్, పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు.. వివిధ శాఖల పనితీరులో లోపాలను వెల్లడించగా.. ఎంపీ స్పందిస్తూ త్వరలోనే అందరూ సరిదిద్దుకోవాలని, ఇకపై లోపాలు కనిపించొద్దని సూచించారు.

**క్రీడా సామగ్రి అందజేత.**

వివిధ ఆశ్రమ పాఠశాలల విద్యార్థులకు.. క్రీడా సామగ్రిని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అందజేశారు. బ్యాటరీ సైకిళ్లను కూడా పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో..:లి వివిధ శాఖల జిల్లా అధికారులు, పలువురు నాయకులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.